


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 276 పేజీలు - 08 వెల - 05/- శుక్రవారం 02-10-2026


## దూపాడులో ఘనంగా ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ



## కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి.

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి అని ఆరోపణ
- అక్టోబర్ 2 నుంచి ముంబైలో ఆందోళనలకు పిలుపు
- పోలీసుల అనుమతి అవసరం లేదని స్పష్టం



2

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్టోబర్ 2 నుంచి తమ పార్టీ తలపెట్టిన ఆందోళనల నేపథ్యంలో, వ్యూహాత్మక తప్పులు చేయవద్దని ఆయన ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

## కాంగ్రెస్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు?

- బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ



2

ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు

## రాయలసీమకు గ్లోబల్

# హార్టికల్చర్ హబ్.

- రాయలసీమను ఫ్రూట్ బౌల్‌గా మార్చే గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- రూ.1 లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో మూడు దశల్లో ప్రాజెక్టు అమలు
- మదనపల్లెలో నిర్మల, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా పనుల ప్రారంభం
- భారత్‌లోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన
- పది జిల్లాల్లో ఉద్యాన సాగు విస్తరణ.. 9.6 లక్షల మంది రైతులకు లబ్ధి

రాయలసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని దేశానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ఏర్పాటుకు అంకురార్పణ చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టు పనులను లాంఛనంగా ప్రారంభించారు. సుమారు రూ. 1 లక్ష కోట్ల భారీ వ్యయంతో మూడు దశల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,352 కోట్లు భరించనుండగా, ప్రైవేటు రంగం నుంచి రూ. 60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం

మిగతాది 2లో



## కేబినెట్‌లో కీలక నిర్ణయాలు

● 235 మండలాల్లో కరవు పరిస్థితులపై కేబినెట్ దృష్టి ● కరవు మండలాలుగా ప్రకటించాలని కేంద్రానికి విజ్ఞప్తి ● నవంబర్ 19న 'ఇందిరమ్మ బీమా' ప్రారంభానికి నిర్ణయం? ● కుటుంబ యజమాని మరణిస్తే రూ.5 లక్షల బీమా పథకం



సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులకు 2 డీఏలు, రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు, ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ బీమా తదితర కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా దాదాపు 235 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు.

మిగతాది 2లో

## కూతురు పొలిటికల్

## ఎంట్రీ ప్రచారంపై మంత్రి నారాయణ

- తన కూతురు షరణి మేయర్‌గా పోటీ చేయదని నారాయణ స్పష్టీకరణ
- తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని వెల్లడి
- ప్రజా సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్న మంత్రి



తన కుమార్తె షరణి రాజకీయ ప్రవేశంపై వస్తున్న వదంతులకు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ తెరదించారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని, తన కుమార్తె మేయర్‌గా పోటీ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. తనపై ఎన్ని ఆరోపణలు వచ్చినా తాను పట్టించుకోనని మంత్రి నారాయణ అన్నారు. "కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది" అంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను ప్రజాసేవ

మిగతాది 2లో

## మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు.

● స్తంభింపజేసిన టీఎంసీ ఖాతాలపై మమతా వర్గం పిటిషన్ కొట్టివేత ● నాలుగు బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 804 కోట్ల నిధులపై విచారణ ● హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు ● పార్టీలో వర్గపోరు తేలేవరకు నిధులపై నిర్ణయం కష్టమన్న ధర్మాసనం



2

## యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో మోదీ

● యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ● స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని ● లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో

మిగతాది 2లో

## రిజర్వేషన్లపై కీలక న్యాయ తీర్పు!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ
- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం




2

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,

## అఖిలేశ్‌కు మౌర్య కౌంటర్

- రాజ్యసభ ఎన్నికల వేళ యూపీలో ముదురుతున్న మాటల యుద్ధం
- అఖిలేశ్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్
- ఎస్పీ ఎమ్మెల్యేలే తమతో టచ్ లో ఉన్నారన్న కేశవ్ ప్రసాద్ మౌర్య

2



ఉత్తరప్రదేశ్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాజ్యసభ, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అధికార బీజేపీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్

# రిజర్వేషన్లపై కీలక న్యాయ తీర్పు!

నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది. మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

# యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో మోదీ

తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు?



తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు, రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# రాయలసీమకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్

చేపట్టనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,352 కోట్లు భరించనుండగా, ప్రైవేటు రంగం నుంచి రూ. 60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాయలసీమ, ప్రకాశం ప్రాంతాల్లోని 10 జిల్లాలకు చెందిన 303 మండలాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. 'విత్తనం నుంచి ఎగుమతి వరకు' (సీడ్ టు షిప్‌మెంట్) అనే సమగ్ర విధానంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా ప్రస్తుతం 8.41 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన సాగును మరో 6 లక్షల హెక్టార్లకు విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వార్షిక ఉత్పత్తిని 222 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 435 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం ద్వారా సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా సాగునీటి వనరులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారుల అనుసంధానం, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది. మామిడి, అరటి, దానిమ్మ, టమాటాతో పాటు డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి విభిన్న తరహా పంటల సాగును కూడా ప్రోత్సహించనున్నారు.

దేశంలోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

ఈ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలోనే దేశంలోనే మొట్టమొదటి 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. పారిశ్రామిక రంగంలో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్' (ఐఎస్‌బీ) తరహాలోనే, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ఈ సంస్థ కార్యకలాపాలు సాగించనుంది. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మార్కెట్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగించి ఈ సంస్థ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తుంది. తద్వారా 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో 'ఫ్రూట్ బౌల్'గా కూడా నిలపాలన్నది ప్రభుత్వ దృఢ సంకల్పంగా స్పష్టమవుతోంది.

# నెల రోజుల్లో డీఎస్సీ 2.0:
## అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

**● నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం ● పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు ● యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు ● స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' ● విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్టాత్మక గ్రంథాలయం**

నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై



మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అఖిలేశ్‌కు మౌర్య కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనికి బీజేపీ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. ఎస్పీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు జరుపుతున్నారంటూ యూపీ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కౌంటర్ ఇవ్వడంతో రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. "చాలా మంది బీజేపీ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు. కానీ వారందరినీ పార్టీలో చేర్చుకోవడం కష్టంగా ఉంది. మేం నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వదలచుకోలేదు" అని అఖిలేశ్ వ్యాఖ్యానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాత మిత్రులతోనే కలిసి పోటీ చేస్తామని, కాంగ్రెస్‌తోనూ పొత్తుల గురించి చర్చలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఇదే సమయంలో రామాలయ విరాళాల దొంగతనం ఘటనపై బీజేపీని విమర్శిస్తూ, విరాళాలు దొంగిలించి పెద్ద ఆర్థిక వ్యవస్థను నిర్మించలేరని ఎద్దేవా చేశారు. అఖిలేశ్ వ్యాఖ్యలపై కేశవ్ ప్రసాద్ మౌర్య తీవ్రంగా స్పందించారు. "సమాజ్‌వాదీ పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎస్పీకి మేం పెద్ద షాక్ ఇస్తాం" అని ఆయన హెచ్చరించారు. మొత్తంమీద, యూపీలో 10 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి.

# మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు..

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు రూ. 804 కోట్ల మేర నిధులు ఉన్నట్లు సమాచారం. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది. ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.

# కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కావాలంటే తనను ఇప్పుడే అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ విసిరారు. గురువారం ముంబైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను "దేశద్రోహి"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని, వారంతా రోడ్లపైకి వస్తే జ్ఞానేశ్ కుమార్ బాస్‌ల రాజీనామాను కూడా ప్రజలు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక సవరణ జాబితాను నిలిపివేసి, 2005 ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని దీప్కే డిమాండ్ చేశారు. ఆందోళనకారులను మూడు రోజుల పాటు జైల్లో పెడతామన్న ఫడ్నవీస్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "నన్ను మూడు రోజులు కాదు, మూడు నెలల పాటు జైల్లో పెట్టండి, నేను మళ్లీ మళ్లీ వీధుల్లోకి వస్తూనే ఉంటాను" అని అభిజీత్ దీప్కే ఘాటుగా బదులిచ్చారు. నిరసనలకు పోలీసుల అనుమతి అవసరం లేదని, స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మా గాంధీ బ్రిటిష్ వారి అనుమతి అడగలేదని గుర్తుచేశారు. "శివాజీ పార్కులో ఫడ్నవీస్ ఓట్ల కోసం సభ నిర్వహించగలిగినప్పుడు, మేమెందుకు అదే వేదికపై నిరసన తెలపకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. అక్టోబర్ 4న ప్రతిపక్షాలు నిర్వహించే ఉమ్మడి ఆందోళనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని దీప్కే ప్రకటించారు. తాను దేశవ్యాప్త పర్యటనలో ఉన్నప్పటికీ, సీజేపీ కార్యకర్తలు ముంబైలో భారీ సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. తన రూ. 30,000 విలువైన బూట్లపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, తనకు స్తోమత ఉన్నందున వాటిని కొనుగోలు చేశానని, అదొక ఫ్యాన్ మూమెంట్ మాత్రమేనని కొట్టిపారేశారు.

# కేబినెట్‌లో కీలక నిర్ణయాలు

ఈ మేరకు త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఎల్ నినో పరిస్థితులు చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సూచనలు స్వీకరించాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని వర్షాభావ మండలాలను అధికారికంగా కరువు మండలాలుగా ప్రకటించడంతో పాటు బాధిత ప్రాంతాలకు తగినంత ఆర్థిక సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయాలని కేబినెట్ తీర్మానించింది. ఈ మేరకు త్వరలోనే ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అయితే ప్రస్తుతం కేబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే ఈ కేబినెట్ భేటీలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు 2 డీఏల అంశంపై గుడ్ న్యూస్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ ఏడాది డిసెంబర్ లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపైనా మంత్రివర్గంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇక కుటుంబ యజమాని మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇచ్చే పథకాన్ని నవంబర్ 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వీటితోపాటు పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ను మంత్రివర్గంలో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వీటితోపాటు మెట్రో రైలు , మూసీ ప్రాజెక్ట్, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపైనా రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# కూతురు పొలిటికల్ ఎంట్రీ ప్రచారంపై మంత్రి నారాయణ క్లారిటీ



తనపై ఎన్ని ఆరోపణలు వచ్చినా తాను పట్టించుకోనని మంత్రి నారాయణ అన్నారు. "కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది" అంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. అంతకుముందు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నారాయణ వివరించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో వేలాది మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు అందించామని చెప్పారు. నెల్లూరులో ఇప్పటికే 1,450 మందికి పట్టాలు ఇచ్చామని, త్వరలోనే మరో 1,250 మందికి అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వైఎస్సార్ నగర్‌లో పింఛన్ల పంపిణీ

**-చంద్రబాబు పాలనలో పేదల సేవలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం.**

**-అర్హులందరికీ పారదర్శకంగా అందుతున్న సంక్షేమ ఫలాలు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక భద్రత కల్పిస్తూ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తుందని నంద్యాల పట్టణం 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు



పేర్కొన్నారు గురువారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్,వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ రాముడు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ నేతృత్వంలో ప్రతినెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పింఛన్లు పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పింఛన్లను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నెలనెలా సకాలంలో పింఛన్లు అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేదింటి పెద్ద కొడుకులా నిలుస్తున్నారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పింఛన్ డబ్బులను అందజేశారు... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసిందని, పెదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిర్లా జంక్షన్‌లో సిమెంట్ బారికేడ్ల ఏర్పాటు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని అత్యంత రద్దీగా ఉండే బిర్లా జంక్షన్‌లో ట్రాఫిక్




సమస్యల పరిష్కారానికి ట్రాఫిక్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. వాహనదారుల రాకపోకలకు ఎలాంటి గందరగోళం లేకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు వీలుగా గురువారం జంక్షన్ వద్ద సిమెంట్ బారికేడ్లను క్రమపద్ధతిలో ఏర్పాటు చేశారు.

జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో ఈ బారికేడ్లను నిర్దేశిత మార్గాల్లో అమర్చారు. తరచూ వాహనాల రద్దీతో ట్రాఫిక్ స్తంభించిపోతుండటం, యూ-టర్న్‌ల వద్ద గందరగోళం ఏర్పడుతుండటాన్ని గమనించిన ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ మార్పుల ద్వారా ప్రమాదాలను అరికట్టడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ మరింత సులభతరం కానుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## జయప్రదం చేయండి ఆర్ఎస్పి నంద్యాల జిల్లా
## ప్రధమ మహాసభలు జయప్రదం చేయండి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. అక్టోబర్ 24 25వ తేదీలలో జరగనున్న ఆర్ఎస్పీ జిల్లా




ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు జిల్లా నాయకులు పోస్టర్లు విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి ఏ సుబ్బరాయుడు మాట్లాడుతూ కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థులు యువత మహిళలు అణగారిన వర్గాల హక్కుల కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించడం ప్రజాస్వామ్యం లౌకికత సామాజిక సమానత్వం ఆర్థిక దోపిడీ రహిత సమాజం కోసం ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్మించడం ఆర్.ఎస్.పి ముఖ్య ఉద్దేశం అన్నారు . కార్యక్రమాని జయప్రదం చేయాలని మనవి చేస్తున్నాము. అందులో భాగంగా ప్రజాస్వామ్యక వాదులు మేధావులు ప్రజలు తమ వంతు హార్థిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భాష, గోపాల్ , కిట్టు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దూపాడులో ఘనంగా ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ

**ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**ఇచ్చిన మాటకు కట్టుబడి 1వ తేదీనే పింఛన్ ఇస్తున్న కూటమి ప్రభుత్వం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వయంగా



28వ వార్డు పరిధిలోని దూపాడు గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు చేతుల మీదుగా పింఛన్ నగదును అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, గత రెండేళ్ల పాలనలో ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి ముంగిటకే పింఛన్ అందిస్తూ మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు సాగుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ గంజాయి నాగముని, కర్నూలు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు సివిల్ సప్లైస్ మెంబర్ కాట్రవత్ మధు నాయక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగు వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ మునిస్వామి పాల్గొన్నారు.

వీరితో పాటు దూపాడు గ్రామ నాయకులు లోకేష్, శేఖర్, బలరాం, సూరి, లక్ష్మీపురం గ్రామ నాయకులు పుల్లారెడ్డి, మారెన్న, వేముల హరి, శివ, పెద్దటేకూరు తరుణ్ రెడ్డి, సురేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి టీజీ భరత్

**● ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ● పాజిటివ్ పర్సెప్షన్‌లో జిల్లాలో కర్నూలు నంబర్ 1.. రాష్ట్రంలో 8వ ర్యాంకు ● బిర్లాగడ్డలో ఘనంగా 'పేదల సేవలో' కార్యక్రమం.. పాల్గొన్న మంత్రి, కలెక్టర్ సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. గురువారం నగరంలోని బిర్లాగడ్డ ప్రాంతంలో నిర్వహించిన "పేదల సేవలో" కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలపై ప్రజల నుంచి సేకరించిన పాజిటివ్ పర్సెప్షన్‌లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రంలోనే 8వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో కర్నూలు మొదటి స్థానంలో నిలిచిందని, త్వరలోనే రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానానికి చేర్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 నుంచి రూ.15,000 వరకు సామాజిక పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను విస్తరిస్తున్నామని, త్వరలోనే సి-క్యాంప్ రైతు



బజార్‌లోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు.

కర్నూలు నగరంలో తాగునీటి ఎద్దడి నివారణకు 4 నుంచి 6 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, రోడ్ల విస్తరణ, పాతబస్తీలోని చారిత్రక గడియారం ఆసుపత్రి పునరుద్ధరణ వంటి పనులతో నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ఇప్పటికే అమరరాజా బ్యాటరీస్‌లో నియామకాలు చేపట్టామని, కర్నూలు విమానాశ్రయం ద్వారా పైలట్ ట్రైనింగ్ (ఖీూ), ఎంఆర్ఓ వంటి అనుబంధ సంస్థలతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.102 కోట్ల పింఛన్లు పంపిణీ: కలెక్టర్ డా. ఎ.సిరి

కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ, పేదల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెంచే లక్ష్యంతో యంత్రాంగం పనిచేస్తోందన్నారు. జిల్లాలో ప్రతి నెలా 1వ తేదీనే 2 లక్షలకు పైగా లబ్ధిదారులకు రూ.102 కోట్ల పింఛన్లను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ రైజింగ్ కింద సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ, 700 కొత్త రోడ్ల



నిర్మాణం, 60 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీ-4 (ూ4) విధానంలో ప్రతి నియోజకవర్గానికి ఆరుగురు సభ్యుల ప్రత్యేక బృందం ద్వారా సర్వే నిర్వహించి, నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సహాయం, ఉపాధి, శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సభలకు ఆర్టీసీ బస్సుల తరలింపు తగదు.

**☛ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి.**

**☛సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు**

**?నంద్యాల .**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. ముఖ్యమంత్రి సభలకు, ఇతర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సాధారణ ప్రయాణికులు ఉపయోగించే ఆర్టీసీ బస్సులను రద్దు చేసి తరలించడాన్ని వెంటనే నిలిపివేయాలని, పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా నంద్యాల జిల్లాకు నూతన బస్సులను కేటాయించి బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. గతంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రయాణికులు ఆటోలు, ప్రైవేటు వాహనాలపై కూడా ఆధారపడేవారని, అయితే ఉచిత బస్సు విధానం రాకతో ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ వాహనదారులకు గిట్టుబాటు కాక వారు ఇతర ఉపాధి మార్గాలను చూసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. దీంతో ప్రస్తుతం సాధారణ ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు, గ్రామీణ ప్రజలంతా సంపూర్ణంగా ఆర్టీసీ సేవలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ?అయితే నంద్యాల జిల్లాలోని పలు డిపోల్లో అనేక బస్సులు ఫిట్‌నెస్ లేక, ఉన్న బస్సుల సంఖ్యను కూడా అధికారులు రోజురోజుకూ కుదిస్తుండటంతో ప్రయాణికులకు తీవ్ర రవాణా కష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, ఆసుపత్రులకు వచ్చే రోగులు సమయానికి బస్సులు రాక గంటల తరబడి బస్టాండ్లలో నిరీక్షించాల్సి వస్తోందన్నారు. విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

?ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సీఎం, మంత్రుల సభలకు లేదా అధికారిక కార్యక్రమాలకు వందలాది ఆర్టీసీ బస్సులను రూట్ల నుంచి రద్దు చేసి తరలించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సామాన్య ప్రజలను నడిరోడ్డుపై నిలబెట్టి ప్రభుత్వ సభలకు బస్సులను మళ్లించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీఎం సభలకు ఆర్టీసీ బస్సులను తరలించే విధానానికి స్వస్తి పలకాలని, నంద్యాల జిల్లాలోని డిపోలకు పాత బస్సుల స్థానంలో నూతన బస్సులను కేటాయించి, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పెంచి రవాణా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# శ్రీబాగ్ స్ఫూర్తిని అమలు చేయండి..
# రాయలసీమకు న్యాయం చేయండి.




**● నంద్యాలలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం. ● అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఘన నివాళి. ● రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ఆరు కీలక డిమాండ్లు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల సంజీవనగర్ గేట్ సమీపంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు అమర త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమకు పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ, సాగునీటి రంగాల్లో సమన్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**త్యాగం సీమది.. న్యాయం ఎప్పుడు?**

రాయలసీమ ప్రజల భాగస్వామ్యం, శ్రీ పొట్టి శ్రీరాములు అమర త్యాగం ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. అనంతరం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా రాయలసీమకు లభించిన రాజధాని హక్కుతో పాటు, కృష్ణా--పెన్నార్ ప్రాజెక్టు వంటి ప్రాంతీయ ప్రయోజనాలు, హామీలు విస్మరణకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రతి ఎకరాకు నీరు హామీలకే పరిమితమా?**

2014 రాష్ట్ర విభజన అనంతరం తెలుగు గంగ, గాలేరు--నగరి, హంద్రీ--నీవా, వెలిగొండ తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమకు సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ, వాటి పూర్తికి తగిన ప్రాధాన్యం, నిధులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.
"ప్రతి ఎకరాకు నీరు" అనే హామీలు ప్రచారానికే పరిమితం కాకుండా, అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

**'సీడ్ హబ్' ప్రకటనలకు క్షేత్రస్థాయిలో విరుద్ధ పరిస్థితులు**

నంద్యాలను 'సీడ్ హబ్'గా అభివృద్ధి చేస్తామని చేస్తున్న ప్రకటనలకు ఆర్ ఏ ఆర్ ఎస్ లో నెలకొన్న పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయని దశరథరామిరెడ్డి అన్నారు.
ఆర్ ఏ ఆర్ ఎస్ భూముల్లో వైద్య కళాశాల కోసం సుమారు 50 ఎకరాలు కేటాయించడంతో పాటు, తాత్కాలిక కలెక్టరేట్ కోసం పరిశోధనా భవనాలను వినియోగించడం వల్ల వ్యవసాయ పరిశోధనలకు, రైతు సేవలకు నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.
ఆర్ ఏ ఆర్ ఎస్ భూములు, పరిశోధనా మౌలిక వసతులను పరిరక్షించి, తాత్కాలిక కలెక్టరేట్‌ను అక్కడి నుంచి తక్షణమే తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**12 ఏళ్లుగా 'హార్టికల్చర్ హబ్' ప్రకటనలే.. ఇప్పుడు 'గ్లోబల్ హబ్' ప్రచారమా?**

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని గతంలో చేసిన ప్రకటనలకు అనుగుణంగా కోల్డ్ చైన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ వంటి మౌలిక



వసతులు ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదని దశరథరామిరెడ్డి అన్నారు.
అరటి, మామిడి, చీని తదితర ఉద్యాన రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపకుండా ఇప్పుడు 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' అంటూ ప్రచారం చేయడం కాకుండా, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని కోరారు.
"ప్రచారం కాదు.. కార్యాచరణ కావాలి. ప్రకటనలు కాదు.. రైతులకు ఫలితాలు కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.
రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆరు ప్రధాన డిమాండ్లు
1. అక్టోబర్ 1ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలి.
శ్రీబాగ్ స్ఫూర్తికి అనుగుణంగా పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ, సాగునీటి అభివృద్ధిలో సమ ప్రాధాన్యం ఇవ్వాలి.
2. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి మూడేళ్లలో రూ.60,000 కోట్లు కేటాయించాలి. పెండింగ్ ప్రాజెక్టులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలి.
3. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి.
శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తికి అనుగుణంగా న్యాయ, పాలనా వికేంద్రీకరణ చేపట్టాలి.
4. చెరువులు, కుంటలు, కాలువలు, పెన్నా పునరుజ్జీవనానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి.
వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, స్థానిక జల వనరుల పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి.
5. రాయలసీమ సమగ్ర అభివృద్ధిపై తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.
సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు, పాలన--అభివృద్ధి వికేంద్రీకరణ, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్, వ్యవసాయం, ఉద్యానవనం తదితర అంశాలపై చర్చించాలి.
6. రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా అభివృద్ధి చేయాలి.
హార్టికల్చర్ సెక్రటేరియట్, డైరెక్టరేట్, జాతీయ స్థాయి వ్యవసాయ/ఉద్యాన విశ్వవిద్యాలయం, పరిశోధనా సంస్థలు, కోల్డ్ చైన్, ప్రాసెసింగ్, లాజిస్టిక్స్, మార్కెటింగ్ మౌలిక వసతులను రాయలసీమలో ఏర్పాటు చేయాలి.
చారిత్రక త్యాగానికి న్యాయం చేయాలి
చారిత్రక త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వాటి స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమకు న్యాయం చేయాలని దశరథరామిరెడ్డి కోరారు. పై డిమాండ్లను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసి రాయలసీమ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రరెడ్డి, యర్రం శంకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నిమ్మకాయల సుధాకర్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షణ్ముఖరావు, పట్నం రాముడు, జానోజాగో మహబూబ్ భాష, న్యాయవాది అసదుల్లా, రాఘవేంద్ర గౌడ్, రామకృష్ణారెడ్డి, కిషోర్, జాషువా, నాగేశ్వరరావు, ప్రకాష్‌రావు, రాజన్, మోహన్‌బాబు, థామస్, జీవన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణంలో ఉన్న 42 వార్డులను 52 వార్డులుగా చేసినారు.

**కానీ? మౌలిక వసతులు ఎక్కడ సిపిఐ.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలో అనేక సమస్యలు తాండవిస్తున్నవని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలియజేశారు సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగ రాముడు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు డి శ్రీనివాసులు మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ పాల్గొన్నారు.
అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ 130 సంవత్సరాల చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీలో ఉన్న వార్డులు ఇప్పటికే కొన్ని మౌలిక వసతులకు నోసుకోలేదు పట్టణ శివారు ప్రాంతాలు మారుమూల ప్రాంతాల వలె సిసి రోడ్లు లేక డ్రైనేజీలు లేక వీధి దీపాలు లేక చిన్నపాటి వర్షానికే వీధులన్నీ జలమాయమై బురదతో విషపురుగులతో అక్కడి ప్రజలు సహజీవనం చేస్తుంటారు. పట్టణములోని వీధులలో ఉన్న కాలువలలో పూడికలు తీయక మురికి నీరు రోడ్లపైకి వచ్చి దోమలతో దుర్వాసనతో ప్రజలు



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు వీధి కుక్కల పిచ్చి కుక్కల బారినపడి హాస్పిటల్ పాలు అవుతుంటారు .
కొన్ని వీధులలో శతాబ్ద కాలంలో వేసిన సీసీ రోడ్లను పైపులైన్లు కనీ కొళాయి పైపులకని మధ్యలో పగలగొట్టి పైపులు వేసినాక ఆ రోడ్డును అట్లాగే విడిచి పెట్టడం జరుగుతుంది అక్కడ గుంతలతో అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు మున్సిపల్ అధికారులు దోమల నివారణకు వీధులలో వాగింగ్ చేయరు. వీధి కుక్కల పిచ్చి కుక్కల నివారణ చేపట్టారు వీధులలోని కాలువలలో కూడికలు తీయరు రోడ్ల పగుళ్లు పూడ్చారు. సమ్మేర్యాలలో మౌలిక వసతులు కల్పించారు. కానీ మున్సిపాలిటీకి ప్రజలు పన్నులు తప్పక చెల్లించాలి 42 వార్డులలో ఉన్న సమస్యలను 52 వార్డులుగా చేసినారు. ఇది మన నంద్యాల పట్టణ చరిత్ర. ఇప్పటికైనా నంద్యాల పట్టణ ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించిన తర్వాత మీకు ఓట్లు వేస్తామని నిలదీస్తే గాని మన సమస్యలు పరిష్కారం కావని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా నంద్యాల పట్టణ ప్రజలకు తెలియ జేయడం జరుగుతుంది.

## పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే లక్ష్యం

మహానంది, పల్లె వెలుగు పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ





లక్ష్యమని మహానంది దేవస్థానం చైర్మన్, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,గాజులపల్లె తెదేపా నేత,గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మహానంది మండలంలోని మసీదుపురం, గాజులపల్లె గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. తెల్లవారుజామునే ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయడం వల్ల లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరాల జయచంద్ర రెడ్డి, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది శివ కుమార్, జడ్పీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొలిమి హుస్సేన్ భాష, తెదేపా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**: మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి.**

**● పోలూరు గ్రామంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ. ● సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టీకరణ.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు . నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నాడు ప్రజా సమస్యల వినతుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, రైతులు తమ సమస్యలపై సమర్పించిన వినతిపత్రాలను (అర్జీలను) వారు స్వయంగా స్వీకరించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత మరియు సామూహిక సమస్యలపై ప్రత్యేక



దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు . అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీవాణి , ఎంపీడీవో సుగుణ శ్రీ, పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక వర్గాల తుది జాబితా ప్రచురణ



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించే ప్రక్రియలో భాగంగా రూపొందించిన తుది జాబితాను ఎలక్షన్ అడిషనల్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ప్రచురించారు. అనంతరం తుది జాబితా ప్రతులను సీడీఎంఏ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించే ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేసి తుది జాబితాను ప్రచురించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిసిపి శబ్నం శాస్త్రీ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ రంగాపురం గ్రామపంచాయతీలో పింఛన్ల పంపిణీ

బేతంచెర్ల, పల్లె వెలుగుఅక్టోబర్ 1: బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం



గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఫాజుల్ రహిమాన్, డిప్యూటీ ఎంపీడీవో బి.మల్లికార్జున, శ్రీ మద్దిలేటి స్వామి చైర్మన్, శ్రీ ఉన్నం ఎల్ల నాగయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి (గ్రామీ), సచివాలయ సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. సజావుగా నిర్వహించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# చెత్త సేకరణ పై ఎంపీడీవో విచారణ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రి గురువారం



గ్రామంలో హరిత రాయబార్లు చెత్త సేకరణ చేస్తున్నారా? లేదా అన్న విషయాలపై విచారణ చేపట్టారు. మతంపేట సంత మార్కెట్ మసీద్ ఏరియాలో ఎంపీడీవో సందర్శించి చిత్త సేకరణ విషయంపై ప్రజలను విచారించారు. గ్రామంలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్యూల్ సందర్శించి హరిత రాయబారులకు వర్మి కంపోస్టు తయారీ గురించి అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపడుతున్న దసరా ధమాకా గురించి ప్రజలకు వివరించారు. గ్రామానికి స్వచ్ఛ రథం వచ్చినప్పుడు 10 కేజీలకు మించి పొడి చెత్తను అందజేస్తే, అటువంటి వారికి ప్రత్యేకంగా కూపన్లు ఇవ్వడం జరుగుతుందని, నెలాఖరులోగా లక్కీ డీప్ ద్వారా విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, హరితరాయ బారులు పాల్గొన్నారు.

## నవ వధువులకు పెళ్లి కానుక పంపిణీ - బిసి రాజారెడ్డి



బనగానపల్లె, అక్టోబర్1, పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన నవ వధువుల కోసం ఉచితంగా పెళ్లి కానుక పంపిణీ చేస్తున్నట్లు పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితి సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని బీసీ రాజారెడ్డి కార్యాలయంలో మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన ముల్లా కీ.శే. షేక్ మస్తాన్ షా , మాబ్బి దంపతుల కుమార్తె, ముల్లా బాబా ఫక్రుద్దీన్ ఫకృబి దంపతుల కుమార్తెల వివాహం సందర్భంగా వారికి పెళ్లి కానుకలను అందజేశారు. ఈసందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో వివాహం చేసుకోబోయే నూతన వధువులకు ఉచితంగా పెళ్లి కానుక అందజేస్తున్నట్లు తెలిపారు. 2022 నుంచి ఈ పెళ్లి కానుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రతి ఏటా వందల మంది నవ వధువులకు పెళ్లి కానుకలు అందజేస్తున్నట్లు తెలిపారు. పెళ్లి కానుకలో రూ.4 వేలు విలువ చేసే ప్రముఖ రేమాండ్, అరవింద్ కంపెనీలకు చెందిన పెళ్లి కుమారుడి సర్ట్, పాయింటు, పెళ్లి కుమార్తెకు ధర్మవరం చీరె అందజేస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఈ పెళ్లి కానుక అందజేస్తున్నట్లు తెలిపారు. వధువు తరఫున పెళ్లి కార్డు తీసుకొని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్ళికానుకను అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల , సంజామల, కొలిమిగుండ్ల , అవుకు మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎనిమిది రోజుల వ్యవధిలోనే మామ అల్లుళ్ల మృతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: స్వల్ప రోజుల వ్యవధిలోని ఆ కుటుంబంలో మామ అల్లుడి మృతితో విషాద ఛాయలు అలుముకున్నాయి. వెలుగోడు పట్టణంలో గత 40 సంవత్సరాల నుండి మహమ్మద్ హనీఫ్ (70) గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తూ మంచి పేరు గడించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై నంద్యాల లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హనీఫ్ గురువారం ఉదయం మృతి చెందారు. హనీఫ్ అల్లుడైన షేక్ మహబూబ్ బాషా (45) గత నెల 23వ తేదీన గుండెపోటుతో మృతి



చెందారు. బిల్కల గూడూరు కి చెందిన మహబూబ్బాషా గత కొద్ది సంవత్సరాల నుండి వెలుగోడు లోనే కాపురం ఉంటున్నారు. ఎనిమిది రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబంలో మామ అల్లుళ్లు మృతి చెందడంతో ఆ కుటుంబం లో విషాదఛాయలు అలుముకున్నాయి. జరిగిన సంఘటనపై ఆ ప్రాంతవాసులు విచారం వ్యక్తం చేస్తూ ఆ కుటుంబం పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు

# రూ29.30లక్షల విలువైన హై రెజల్యూషన్ ఎసోపగీల్ మానోమెట్రీ పరికరాన్ని ప్రారంభించిన మంత్రి టీజీ భరత్ గుప్త

**● రాష్ట్రం లో అభివృద్ధి సంక్షేమం అందిస్తున్నది ఎన్ డి ఏ ప్రభుత్వం ● కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి ● పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ గుప్త**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు సర్వజన ఆస్పత్రిలో లభించే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మంత్రి టీజీ భరత్ గుప్త విలువైన ఎసోపగీల్ మానోమెట్రీ పరికరం ను ప్రారంభించిన సందర్భంగా కోరారు. గురువారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్యాస్ట్రో ఎంట్రోలజీ విభాగం లోరూ 29 లక్షల 30 వేల విలువైన హై రిజల్యూషన్ ఎసోపగీల్ మానోమెట్రీ అను పరికరమును పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రాయలసీమ లో మరియు రాష్ట్రం లో ఏ ప్రభుత్వ ఆసుపత్రి లో కూడా ఈ ఎక్విప్మెంట్ లేదు. మనం తీసుకురావడం జరిగింది, దీనితో గ్యాస్ట్రో కి సంబంధించిన సమస్యలు అన్ని తెలుసుకోవచ్చని మంత్రి తెలియజేశారు. మేము ఎప్పుడు ఆసుపత్రి అభివృద్ధి విషయంలో ఆలోచిస్తుంటాము. ప్రజలు కూడా దీన్ని ఉపయోగించుకోవాలి. ఎందుకంటే ఇక్కడ అన్ని సేవలు ఉచితంగా లభిస్తాయి. అదే ఈ పరికరం సేవలు బయట ప్రైవేట్ గా అయితే రూ 10 వేలు, హైదరాబాద్ కు పోతే దాదాపు రూ 40 వేలు కూడా అవుతుందని మంత్రి తెలిపారు. కర్నూలు సర్వజన ఆస్పత్రిలో చాలా మంచి వైద్యులు ఉన్నారు. మంచి వైద్య సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ సేవలు అందించే ఆసుపత్రి కర్నూలు సర్వజన ఆసుపత్రి మాత్రమే అని , కర్నూలు మెడికల్ కళాశాల నుండి డాక్టర్లుగా బయటకి వెళ్లి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని మంత్రి అన్నారు. ప్రజలకి ఈ గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి ఉచితంగా సేవ



చేసే దాంట్లో మేము ముందుంటాము. ప్రజలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో అవి ఎంత

ముఖ్యమో కనుక్కొని ఏర్పాటు చేస్తున్నాం. ఈ హాస్పిటల్ ని ఒక కార్పొరేట్ హాస్పిటల్ గా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నాను అని మంత్రి అన్నారు. ఎన్నికలకు ముందే ఈ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని వాగ్దానం చేయడం జరిగింది. అందులో భాగంగానే అన్ని వసతులు సమకూర్చుతున్నాము అని మంత్రి అన్నారు . ఆస్పత్రిలోని అన్ని విభాగాల భవనాలు దాదాపు 50 సంవత్సరాల క్రింద ఏర్పాటు చేసినవి. రెండు సంవత్సరాల క్రిందట దాదాపు అన్ని భవనాలు వర్షపు నీటితో కారుతూ ఉండేవి. వీటిని అరికట్టడానికి దాదాపు 2.5 కోట్ల రూపాయలు నిధులు సొంతంగా కేటాయించుకుని భవనాల మరమ్మతులు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన ఆసుపత్రిలోని విలువైన పరికరాలు చెడిపోకుండా చేయగలిగానని మంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఈ అభివృద్ధిని మరియు సంక్షేమ కార్యక్రమాలను చేయగలుగుతున్నామని కావున ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపర్ఇంటెన్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మంత్రి టి జీ భరత్ గుప్త గారు



ఆస్పత్రి అభివృద్ధికి ఇంకా ఏమి చేయాలి అని ఎల్లప్పుడూ మాట్లాడుతూ వివరాలు తెలుసుకుంటూ కావలసిన ఏర్పాట్లను చేస్తూ ఉన్నారని తెలిపారు. ఒక సందర్భంలో ఆసుపత్రి భవనాలు వర్షం నీటితో కారుతున్నవని మంత్రి దృష్టికి తీసుకుని రాగా నాతో ఏమి చెప్పకుండా వారి మనుషులతో దాదాపు రెండున్నర కోట్ల రూపాయలు వెచ్చించి రిపేర్లు చేయించారని తెలిపారు. దీనివలన ఆసుపత్రి డెవలప్మెంట్ ఫండ్ మిగిలిపోయిందని , ఆ మొత్తాన్ని వేరే అవసరాలకు వాడుకుంటున్నామని తెలిపారు. ఇటువంటి మంత్రి మనకు ఉండడం వలన ఆసుపత్రికి , ప్రజలకు చాలా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎండ్రోకైనాలజీ హెచ్ ఓ డి డాక్టర్. మోహన్ రెడ్డి... మాట్లాడుతూ ఈ పరికరం రాయలసీమలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేదని దీనిని మంత్రిగారు ఏర్పాటు చేయించారని , దీని వలన ఎండోస్కోపీ తో జరిగే పనులు మరియు కొలనోస్కోపీ తో జరిగే పనులు రెండు కూడా ఈ ఒక్క పరికరంతో అత్యంత సూక్ష్మంగా పరీక్షలు చేసి రోగి యొక్క అనారోగ్యాన్ని తెలుసుకొని చికిత్స చేయడానికి వీలు అవుతుందని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జి జి హెచ్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్ ఓ డి మోహన్ రెడ్డి , విశ్రాంత డాక్టర్ శంకర్ శర్మ , డా శ్రీరాములు,డా కిరణ్ కుమార్ ,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , సాయి ప్రదీప్ మరియు సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల



మండలం పోలూరు గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అక్టోబర్ 1 వ తేదీన నంద్యాల మండలం పోలూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1 జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మహిళలకు రక్తదానం రక్తహీనత పై అవగాహన సదస్సు మరియు ఉచిత రక్త పరీక్షలు.

**మహిళలు రక్తహీనతకు గురి కాకుండా జాగ్రత్త వహించాలిలి రెడ్ క్రాస్ ట్రెజరర్ డాక్టర్ అరుణకుమారి .**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. అక్టోబర్ 1 జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నంద్యాల సంజీవ్ నగర్ లోని కేర్ బ్యూటీ పార్లర్ మరియు ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ట్రెజరర్ డాక్టర్ అరుణకుమారి గారు మాట్లాడుతూ మహిళలు రక్తహీనత కు గురి కాకుండా, ఆరోగ్యాన్ని సంరక్షించుకొని రక్త గ్రహీతలుగా కాకుండా రక్తదాతలుగా ఎదగాలని మహిళలకు పిలుపు ఇచ్చారు .

గౌరవ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సూచన మేరకు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల పర్యవేక్షణలో రెడ్ క్రాస్, కేర్ బ్యూటీ అస్తెటిక్స్ మరియు ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మొదటి విడతగా దాదాపు 50 మంది



మహిళలకు ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. ఈరోజు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్క్రాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 50 మంది మహిళలకు హిమోగ్లోబిన్ శాతం, బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం కాకుండా రక్తదానము/రక్తహీనత అనే అంశాలపై రెడ్ క్రాస్ ట్రెజరర్ ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ అరుణ కుమారిచే అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ బ్యూటీ అస్తెటిక్స్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు వసంత, లక్ష్మీ ప్రసన్న మరియు రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు సోహేల్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సరిత, శిక్షణకు హాజరైన మహిళలు తదితరులు పాల్గొన్నారు డాక్టర్ అరుణ కుమార్ మాట్లాడుతూ ఈరోజు నుండి పది రోజులు పాటు నంద్యాల జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు రక్తదానంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పోలూరులో ఘనంగా 'పల్లె పండుగ 3.0' - సీసీ రోడ్ల శంకుస్థాపన, మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) సంయుక్త ఆధ్వర్యంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు.



మినీ గోకులం షెడ్ల ప్రారంభం:

వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవికా మిషన్ గ్రామీణ్' (వీబీ – జిఆర్ఏఎం జి ) పథకంలో భాగంగా గ్రామంలో నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. పాడి రైతుల సంక్షేమానికి, పశువుల సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.

నూతన సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన:

గ్రామంలో అంతర్గత రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు మంత్రి ఫరూక్ శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ప్రతి గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నాణ్యతతో కూడిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్షాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు, సచివాలయ సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సేవలో 2.0 ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంతో పాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో భాగంగా చేపట్టిన 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ విస్తరణతో నంద్యాల ప్రాంతం క్రమంగా అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. కేసీ కెనాల్, గాలేరు-నగరి సుజల స్రవంతి వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత పెరగడంతో వ్యవసాయ రంగం బలోపేతమై, ప్రజల ఆర్థిక పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. నంద్యాల పట్టణ విస్తరణకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పేద కుటుంబాలకు మెరుగైన నివాస వసతి కల్పించేందుకు 'హౌసింగ్ ఫర్ ఆల్' కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అందించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కుటుంబాల భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని పరిష్కరించే దిశగా పాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ సరిహద్దులు, రీ-సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల సమక్షంలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని చెప్పారు.

మార్గదర్శి బంగారు కుటుంబాలతో పేద కుటుంబాలకు అండ – జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామసభల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల అవసరాలను గుర్తించి మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. రానున్న 15 నెలల్లో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాల జీవన ప్రమాణాలు, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు 'మార్గదర్శి బంగారు కుటుంబం' కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 50 వేల కుటుంబాలను 5 వేల మంది దాతలు దత్తత తీసుకుని ఆర్థిక సహాయంతో పాటు బ్యాంకు రుణాలు, ఉపాధి, విద్యా సహకారం, మార్గదర్శకత్వం అందిస్తున్నారని తెలిపారు.

విద్య, రైతు సంక్షేమం, యువత ఉపాధికి ప్రాధాన్యత

తల్లికి వందనం' ద్వారా పాఠశాలకు వెళ్లే పిల్లలకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేల సహాయం అందుతోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తూ, ఒక్కో మేళాలో కనీసం 1,500 మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆటో వాహనదారులకు ఇన్సూరెన్స్, మరమ్మతుల కోసం రూ.10 వేల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

రీ-సర్వే పూర్తి చేసి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

పోలూరు గ్రామంలో భూ రీ-సర్వే పూర్తయిందని, భూముల విస్తీర్ణం, సరిహద్దులను నిర్ధారించి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రీ-సర్వే సమస్యలను తహసీల్దార్, సర్వేయర్ల ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో డిసెంబర్ నాటికి రీ-సర్వే, మార్చి నాటికి 100 శాతం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయడం లక్ష్యమన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాల కల్పన

గ్రామాల వారీగా ప్రభుత్వ భూములను గుర్తించి, లభ్యత మేరకు లేఅవుట్లు రూపొందించి అర్హులకు ఇళ్ల పట్టాలు అందించే ప్రక్రియను 10 నుంచి 15 రోజుల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. 'హౌసింగ్ ఫర్ ఆల్'కు పోలూరు నుంచి 26 దరఖాస్తులు అందాయని, అర్హులు స్వర్ణ గ్రామ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోలూరు పాఠశాల అభివృద్ధికి చర్యలు

ముందా తుఫాన్‌తో దెబ్బతిన్న పోలూరు పాఠశాల ఆవరణను రూ.5 లక్షలతో లెవలింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఆటస్థలాన్ని సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాల దెబ్బతిన్న కాంపౌండ్ వాల్‌ను సుమారు రూ.10 లక్షలతో పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం, శ్మశాన వాటికల నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. 'మన గ్రామం – మన బాధ్యత' భావనతో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అందేలా చర్యలు.

**పోలూరు అంగన్వాడీ కేంద్రం-1ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరిరక్షణ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1ను జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, ఆటలు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల అభ్యసన సామర్థ్యం, చురుకుదనాన్ని పరిశీలిస్తూ వారితో సరదాగా మాట్లాడారు.



అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలపై సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు, బరువు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నిర్ణీత ప్రమాణాల మేరకు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు బాల్యదశ నుంచే విద్య, పోషణ, ఆరోగ్యం, సృజనాత్మక అభ్యసనకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, పరిసరాల పారిశుధ్యం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సురక్షితంగా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# పింఛన్ పంపిణీలో రాష్ట్రానిదే ఆదర్శం



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి:- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని టీడీపీ నియోజకవర్గ అధికారి మంద విజయ్ అన్నారు.గురువారం కొలిమిగుండ్లలోని పరిధిలో లబ్ధిదారులకు నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంద విజయ్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్‌ను సకాలంలో అందిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. పింఛన్ పంపిణీలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్ పంపిణీ చేయడం లేదని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతసంక్షేమానికి ప్రాధాన్యత పెంచిందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంద విజయ్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ అందేలా స్థానిక సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని,సూచించారు ఈకార్యక్రమంలో,సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్‌తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు చెక్

బద్వేల్, అక్టోబర్ 1 ( పల్లె వెలుగు): 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ ( హెచ్ పి వి ) వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఒక గొప్ప



వరం లాంటిదని తోట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల, శ్రీ సాయి విద్యానికేతన్‌లో విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ 14--15 సంవత్సరాల వయస్సు గల అర్హులైన బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు తోడ్పడవచ్చని వివరించారు. తల్లిదండ్రులు కూడా ఈ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను తెలుసుకుని అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. అనంతరం అనంతరాజుపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులు, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. శ్రీనివాసులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రభావతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల సీఐగా ఆర్.జె. సుబ్రహ్మణ్యం బాధ్యతలు



పోరుమామిళ్ల, అక్టోబర్ 01 ( పల్లె వెలుగు): పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ )గా ఆర్.జె. సుబ్రహ్మణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా ట్రాఫిక్ సీఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు నూతన సీఐకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గంజాయి, అక్రమ మద్యం, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చేవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# మున్సిపల్ ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**-సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు**

**- ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలి**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో సూపరింటెండెంట్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితర పోస్టుల్లో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని, డబ్బులు చెల్లిస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామని సామాజిక మాధ్యమాల్లో, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. మున్సిపల్ శాఖలో ప్రస్తుతం ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరగడం లేదని స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే వారికి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించినవిగా చూపించే నకిలీ ప్రొసీడింగ్స్, నియామక పత్రాలు లేదా ఇతర పత్రాలను నమ్మవద్దని తెలిపారు. అటువంటి పత్రాలు పూర్తిగా నకిలీవని, ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ కోరారు.



# విజయానికేతన్ జూనియర్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు..



పాణ్యం అక్టోబర్ 1 పల్లె వెలుగు : మండలం కేంద్రంలోని విజయానికేతన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండి, తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యపై దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ధూపాటి మురళీధర చౌదరితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు చెక్..
## డీలర్ షాపుల్లో వీఆర్వో ఓబన్న తనిఖీలు

పోరుమామిళ్ల, అక్టోబర్ 01 (పల్లె వెలుగు):పేదలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం సక్రమంగా, పూర్తి పరిమాణంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ల మండలం గిరి నగర్‌లోని 15వ నంబర్ రేషన్ షాపును వీఆర్వో కలసపాటి ఓబన్న తనిఖీ చేశారు.



రంగసముద్రం పంచాయతీ పరిధిలోని డీలర్ షాపుల్లో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ విధానాన్ని పరిశీలించిన వీఆర్వో ఓబన్న, ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యాన్ని ఎలాంటి లోపాలు లేకుండా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందించాలని డీలర్లకు సూచించారు.

లబ్ధిదారులకు బియ్యం కొలిచే సమయంలో డబ్బాలు, ఇతర కొలతలతో తక్కువ పరిమాణంలో ఇవ్వకుండా, ప్రతి లబ్ధిదారుడికి సరైన తూకం వేసి బియ్యం అందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యం వారికి పూర్తిస్థాయిలో చేరేలా డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వీఆర్వో ఓబన్న డీలర్లకు సూచించారు. రేషన్ షాపుల నిర్వహణ, బియ్యం నిల్వలు, పంపిణీ తీరును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

### సర్వీస్ రోడ్డు పనులను వేగవంతం చేయాలి: ఎన్‌హెచ్ అధికారులు, ట్రాఫిక్ సీఐ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ రహదారి 44 (చీఎ-44) పై కేశవ గ్రాండ్ సమీపంలో జరుగుతున్న సర్వీస్ రోడ్డు అభివృద్ధి పనులను నేషనల్ హైవేస్ (ఎన్‌హెచ్) అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. సర్వీస్ రోడ్డుపై వాహనదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, సాఫీగా రాకపోకలు సాగేలా (ాఎశీశ్రీష్ట్ర టశ్రీశీఎ) అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతాల్లో సరైన ప్రమాద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, రాత్రి వేళల్లో కనిపించేలా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సర్వీస్ రోడ్డు పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సీఐతో పాటు ఎన్‌హెచ్ విభాగ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్'పై విస్తృత అవగాహన కల్పించాలి.

### కళాజాత ప్రచార రథాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్' కార్యక్రమం లక్ష్యాలు, రైతులకు చేకూరే ప్రయోజనాలు, ఉద్యాన రంగ అభివృద్ధి అవకాశాలపై గ్రామీణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కళాకారులను సూచించారు. జిల్లాలో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కళాజాత



నిర్వహించనున్న ప్రచార రథాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నంద్యాల జిల్లాలోని 20 గ్రామాల్లో కళాజాత బృందం పర్యటించి, ప్రజలకు కార్యక్రమ ఉద్దేశాలు, ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు, ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తుందని తెలిపారు. కళాజాత ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కార్యక్రమ సందేశాన్ని చేరవేయాలని కలెక్టర్ కళాకారులకు సూచించారు. ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు తదితర వర్గాలకు ఉద్యాన పంటల ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్, ఎగుమతుల అవకాశాలపై అవగాహన కల్పించేలా ప్రదర్శనలు రూపొందించాలని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన రంగానికి ఉన్న విస్తృత అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన ఏర్పడేలా కళాజాత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

# సంత జూటూరులో శక్తి యాప్ పై అవగాహన సదస్సు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1:నంద్యాల



సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ ప్రసాదు వెంకటేశ్వర్లు,వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కలిసి జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు ఏఎస్పీ సుస్మిత రంగనాథన్ ఉత్తర్వుల మేరకు శనివారం బండి ఆత్మకూరు మండలం సంత జూటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థిని విద్యార్థుల కు శక్తి యాప్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. శక్తి యాప్ గురించి శక్తి యాప్ నంబర్ 7993485111 ను తెలిపి ఎక్కడైనా నేరాలు,ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ జరిగిన పరిస్థితులలో ఎమర్జెన్సీ నంబర్స్ 100 112 లకు ఫోన్ చేయాలని ఈ విషయంపై తక్షణమే పోలీసులు స్పందిస్తారని తెలిపారు. తల్లిదండ్రుల మొబైల్ కు ఫేక్ యాప్స్ , పెళ్లి పత్రికలు అనే యాప్ వచ్చిన ఓపెన్ చేయరాదని ఎవరైనాను బ్యాంకు వారం అని చెప్పి ఓటిపి నంబర్ అడిగిన చెప్పరాదని ఫేక్ యాప్ లో ఓపెన్ చేయడం వల్ల జరిగే ఆర్థిక నష్టాల గురించి వివరించారు.ఎవరైనా అట్లు మోసపోయినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేసి తెలపాలని పేర్కొన్నారు. వన్ స్టాప్ సిబ్బంది మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాల్య వివాహములు చేయరాదని, బాల్య వివాహములు చేయుట వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. మహిళల పైన లైంగిక దాడులు వేధింపులు, గృహహింస లాంటి సంఘటనలు జరిగితే, టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేసి తెలపాలని తెలియజేశారు. ప్రతి అమ్మాయి, మహిళ మొబైల్ నందు శక్తి యాప్ నందు తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. శక్తి యాప్ మహిళలకు అమ్మాయిలకు రక్షణ కవచమని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న అమ్మాయిలు కానీ మహిళలు కానీ శక్తి యాప్ నంబర్ కు నార్మల్ కాల్ గాని వీడియో కాల్ గాని చేసినచో పోలీసులు వెంటనే స్పందించి న్యాయం చేస్తారని తెలిపారు. అమ్మాయిలు కానీ అబ్బాయిలు గానీ మైనర్ డ్రైవింగ్ చేయరాదని విద్యార్థినులకు సూచించారు.స్కూలు నందు ఉన్న టీచర్లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు .అమ్మాయిలు ఇంటికి వెళ్లిన తర్వాత తమ తల్లిదండ్రుల సెల్ ఫోన్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించాలని డౌన్లోడ్ చేసుకునే విధానము తెలుపుతూ విద్యార్థినులకు శక్తి టీం బృందం అవగాహన కల్పించారు.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు చర్యలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1: బండి



ఆత్మకూరు లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, సిద్ధారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ నరసింహ తదితరులు బండి ఆత్మకూరు మండలంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పరిశీలించారు. ముందుగా బి కోడూరు గ్రామంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. ఈ ట్యాంక్ నుండి గతంలో ఏడు గ్రామాలకు నీరు సరఫరా ఉండగా, ప్రస్తుతం నాలుగు గ్రామాలకు మాత్రమే నీరు సరఫరా అవుతూ ఉంది. ట్యాంకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ ఈ శ్రీనివాసులు వాటర్ వర్కర్లకు సూచించారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. గురువారం సాయంత్రం గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ట్యాంకు ద్వారా నాలుగు గ్రామాలకు నీరు సరఫరా అవుతుంది. పేరుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏ కానీ, ప్రజలు ఈ నీటిని ఇంటి అవసరాలకు మాత్రమే వినియోగించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన ఫిల్టర్ బెడ్ లను కూడా వారు పరిశీలించారు. భవిష్యత్తులో ఈ ట్యాంకు ద్వారా పరిశుద్ధమైన నీరు ప్రజలకు అందించేందుకుగాను మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేయనున్నారు. మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు దాదాపు 10 లక్షల రూపాయలు అవుతుందని తెలుస్తోంది. దీనికి సంబంధించి మంజూరుకుగాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులు నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో మైక్రో ఫిల్టర్ లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# పల్లె పండుగ 3.0తో గ్రామాల రూపురేఖలు మారతాయి:

**మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాస రెడ్డి.**
**మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి.**

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల పల్లె పండుగ



3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారతాయని మండల టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడివేముల మండలానికి 3.25 లక్షల నిధులు గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు కావడంతో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని దుర్వేసి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ప్రారంభపనులను



గ్రామ టిడిపి నాయకులు అంగజాల కృష్ణ యాదవ తో కలిసి ప్రారంభించారు. కొరటమద్ది గ్రామంలో 25 లక్షల రూపాయలు తిరుపాడు గ్రామంలో 15 లక్షల రూపాయలు గ్రామ టిడిపి నాయకులు మరియు అధికారులతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి,టిడిపి నాయకులు మాట్లాడుతూ రెండేళ్లలో పల్లె పండుగ, జల్‌జీవన్ మిషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు కనీస నిధులు ఇవ్వలేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు అండతో పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి పంచాయతీరాజ్ శాఖ నుండీ మన మండలానికి మూడు కోట్ల 3.25 లక్షల రూపాయలను నిధులు గ్రామాల అభివృద్ధి కోసం తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామాలలొ ఎక్కడ సిసి రోడ్లు లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వము అభివృద్ధి బాటలో దూసుకుపోతుందని చెప్పడానికి కూటమి ప్రభుత్వము ఒక నిదర్శనం. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలలో అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యమవుతుందని తెలిపారు, పెన్షన్ల పంపిణీ ఒకటి తేదీనే ఉదయాన్నే ఇంటి దగ్గరికి వెళ్లి అవ్వ తాతల ముఖాలలో ఆనందాలతో పింఛను 4000,6000,15000,రూపాయలను అందిస్తున్న కూటమి ప్రభుత్వానికె సాధ్యమవుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవ గుప్తా, తాసిల్దార్ వెంకటరమణ, ఉపాధి హామీ ఏ.పీ.వో. వెంకటరమణ, పాణ్యం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అంగజాల గీత,అంగజాల కృష్ణ యాదవ్, గిరిబాబు, సుకుమార్ ఆచారి, కంది శ్రీనివాసులు హైమావతమ్మ పంచాయతీరాజ్ ఏ.ఈ. భాస్కర్ , మద్దిలేటి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల రాజకీయ ఎదుగుదలకు అడ్డంపడుతున్న వైసీపీ-మంత్రి బీసీ

బనగానపల్లె, అక్టోబర్1, పల్లెవెలుగు
బడుగు బలహీన వర్గాల రాజకీయ ఎదుగుదలకు



వైసీపీ పార్టీ అడ్డం పడుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి బిసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే అన్ని విధాలుగా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ వస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల సమగ్ర అభ్యున్నతికి,రాజకీయ ఎదుగుదలకు పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీ ద్రోహి అని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను కేవలం 24 శాతానికే పరిమితం చేసి, వారిని రాజకీయ నాయకత్వానికి శాశ్వతంగా దూరం చేయాలని వైసీపీ పన్నాగం పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాల ప్రజలు ప్రతిపక్ష వైసీపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బీసీల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచేందుకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి గుర్తుచేశారు.బీసీల ఎదుగుదలను సహించలేని గొడ్డలి పార్టీ నేతలు కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం పోరాడుతుందని మంత్రి బీసీ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధన కోసం సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు

# పాణ్యం బీజేపీ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ రామ మద్దిలేటిరెడ్డి జన్మదిన వేడుకలు

**ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు**

**ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో వర్ధిల్లాలని నేతల ఆకాంక్ష**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కో-ఆర్డినేటర్ రామ మద్దిలేటిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రామ మద్దిలేటిరెడ్డి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం



అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం రామ మద్దిలేటిరెడ్డి మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా విచ్చేసి అభిమానాన్ని చాటుకున్న పార్టీ కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్) పొలంకి రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రవితేజ, మహిళా మోర్చా నాయకురాలు ఈశ్వరమ్మ, కల్లూరు మండలం-2 కార్యదర్శి శివలింగంలతో పాటు నాయకులు మల్లికార్జున, నారాయణ, పుల్లయ్య మరియు నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా కమిటీలతో విద్యా రంగ అభివృద్ధికి కృషి చేయాలి.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, వార్డులకు ఇటీవల




ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఆదోని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఉమాపతి నాయుడు ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. విద్యా కమిటీల బాధ్యతలు చేపట్టిన సభ్యులు విద్యార్థులు, పాఠశాలల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలపై కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉమాపతి నాయుడు కోరారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విద్యా రంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్ల సమక్షంలో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# కీసర తహసీల్దార్ కార్యాలయంలో వసూళ్ల ఆరోపణలు

**-సర్టిఫికెట్లకు రూ.300.. రేషన్ కార్డుకు రూ.3 వేలు? - వరుస ఆరోపణలతో అధికార యంత్రాంగంపై ప్రశ్నలు**

కీసర: పల్లె వెలుగు దినపత్రిక కీసర మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ సేవల కోసం వచ్చే ప్రజల నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ పత్రాల కోసం ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండగా, తాజాగా రేషన్ కార్డు కోసం రూ.3 వేల వరకు వసూలు చేశారనే ఆరోపణ తెరపైకి వచ్చింది. ఒషన్ కార్డు కోసం నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగినా పని కాలేదని, చివరకు డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని ఓ బాధితుడు ఆరోపించినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ సేవల పేరుతో కార్యాలయంలో ఏమైనా అనధికారిక వసూళ్లు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బందితో పాటు, ఇతర వ్యక్తుల ప్రమేయంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజల దరఖాస్తుల విషయంలో అనధికారిక వ్యక్తుల జోక్యం ఉంటే.. దానికి బాధ్యత ఎవరిది? వారిని కార్యాలయంలోకి అనుమతిస్తున్నదెవరు? అన్న అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే




ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సర్టిఫికెట్లకు నిర్ణీత రుసుము కాకుండా అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారా?

రేషన్ కార్డు కోసం రూ.3 వేల వసూలు చేశారనే ఆరోపణల్లో వాస్తవమెంత?

ఈ మొత్తాలను ఎవరు స్వీకరిస్తున్నారు?

వసూళ్లపై అధికారులకు సమాచారం ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సేవలకు ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో, ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కీసర తహసీల్దార్ కార్యాలయంలో వసూళ్ల ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందిస్తారా?

సమగ్ర విచారణకు ఆదేశిస్తారా?

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు పరిష్కారం చూపుతారా? అనేది వేచి చూడాలి.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..



మహానంది, పల్లె వెలుగు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని బుక్కాపురం బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ నరసప్ప పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య హాజరై మాట్లాడారు..ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్రెడిట్ మేనేజర్ కె రేణుక, ప్రియాంక, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తాం.

ఆదోని (పల్లె వెలుగు): రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్ అందించేలా



చర్యలు తీసుకుంటోందని టీడీపీ 12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్ తెలిపారు. గురువారం ఆదోని మండలం నెట్టేకల్ గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అర్హులైన వారికి ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ పొందని వారి కోసం ఆదోని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఇప్పటికే దరఖాస్తులు చేయించినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి త్వరలోనే అర్హులైన వారికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నెట్టేకల్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ నెట్టేకల్ గ్రామ అభివృద్ధికి మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు, యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని మహేష్ యాదవ్ తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నెట్టేకల్‌ను మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 72వ బూత్ ఇన్‌చార్జ్ రవీంద్ర సింగ్, టీడీపీ నాయకులు మహానంది రెడ్డి, యువ నాయకులు వీరారెడ్డి యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రజల సహకారం అవసరం.

ఆదోని (పల్లె వెలుగు): మహిళలు, చిన్నారులపై



జరిగే నేరాల నివారణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదోని డీఎస్పీ జి.వి. రమణ సూచించారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని మండలం నాగనాథనహల్లి గ్రామంలో గురువారం మహిళలు, చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదోని రూరల్ సీఐ సి. నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ జి.వి. రమణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై ఎలాంటి వేధింపులు, హింస లేదా ఇతర నేరాలు జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల హక్కులు, భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్‌కు ఫోన్ చేయాలని, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఆలస్యం చేయకుండా ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ రమణ సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తుతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. కార్యక్రమంలో నాగనాథనహల్లి గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువతతో పాటు పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణపై పోలీసులు కల్పించిన అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు.

# 70 లక్షలఅభివృద్ధి పనులతోపల్లె నిండుగా బిఅభివృద్ధి పండుగ

**గ్రామాలలో అభివృద్ధి పనులు**

దొర్నిపాడు అక్టోబర్ 1 పల్లె వెలుగు న్యూస్ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా




సరికొత్త ప్రగతి శకానికి నాంది పలుకుతూ మన రాష్ట్రంలోఅత్యంతప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ మూడో విడత కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనిఈవోపీఆర్డి శివప్రసాద్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు, చాకరాజు వేముల బుర్ర రెడ్డి పల్లె, గ్రామాలలో 70 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసినట్లు ఆయన తెలిపారు, దొర్నిపాడు 35 లక్షలు చాకరాజు వేముల 25 లక్షలు బుర్రారెడ్డి పల్లె 10 లక్షలతోసిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు టిడిపి నాయకులు సిద్ధి సత్యం లింగుట్ల నాయుడు, హుసేని, బూసి రెడ్డి భాస్కర్ రెడ్డి, రమణయ్య, కాలే సాహెబ్ రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమేకూటమిప్రభుత్వం లక్ష్యంగాముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని వారన్నారు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో గ్రామాలుఅభివృద్ధిబాటలోపయనిస్తున్నాయన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగార్జున ,మధు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్హుల ఇంటికే పెన్షన్ భరోసా.. హొళగుందలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ

**ఈర్లకట్ట, బుడగజంగాల కాలనీల్లో పెన్షన్ల పంపిణీ**

హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 01



అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటి వద్దకే అందజేశారు. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు, టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో హొళగుంద మండలం ఈర్లకట్ట కాలనీతో పాటు బుడగజంగాల కాలనీ పరిసర ప్రాంతాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. వృద్ధులు, వికలాంగులు తదితర లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు యారిస్వామి, మండల కో-కన్వీనర్ జాకీర్, మాజీ సర్పంచ్ గాదిలింగ, బుడగజంగాల రామాంజి, మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మొయిన్, సురేష్, సచివాలయ సిబ్బంది నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇంటి వద్దకే పెన్షన్ అందుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా పెన్షన్లను అర్హులైన వారికి సకాలంలో అందిస్తున్నామని టీడీపీ నాయకులు తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన సిరివెళ్ల సి ఐ



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 పల్లె వెలుగు సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సిరివెళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తూ, పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలని తెలిపారు. తదుపరి సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు.

## అక్రమంగా ఇనుప ఖనిజం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలి - హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రవికుమార్



బేతంచెర్ల, పల్లె వెలుగు: అక్రమంగా ఇనుప ఖనిజాన్ని తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి అటవీ సంపదను కాపాడాలని హ్యూమన్ రైట్స్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రవికుమార్ డిమాండ్ చేశారు.బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించి అక్రమ తరలింపును అరికట్టాలని ఆయన పత్రికా ప్రకటనలో కోరారు.అటవీ అధికారులు 710 టన్నులు సీజ్ చేసిన ఇనుప ఖనిజాన్ని ఇన్ని రోజులు అయినా తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వానికి సంబంధించిన ఖనిజ సంపదను కాపాడాలన్నారు.

అలాగే అధికారుల నిర్లక్ష్యం వలన సీజ్ చేసిన టిప్పర్లు, క్యాంపర్లు సీజ్ చేసిన మరుసటి రోజే కనిపించడం లేదని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే తరలించారని, అందులో అధికారుల వాటా ఎంత ఉందో తేల్చాలని అన్నారు. కాబట్టి నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## మత్తుకు పోతే నీ జీవితం చిత్తు - ప్రిన్సిపాల్ మరియదాసు, బ్రహ్మానంద చారి

బేతంచెర్ల, పల్లె వెలుగుఅక్టోబర్ 01: బేతంచెర్ల పట్టణంలోని ఏపీ మోడల్ జూనియర్




కళాశాల యందు ప్రిన్సిపాల్ మరియదాసు అధ్యక్షతన మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కరపత్రం ఆవిష్కరణ, ప్రతిజ్ఞ, అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియదాసు మాట్లాడుతూ యువత దేశ సంపదని, మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.శ్రీ జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి మాట్లాడుతూ గంజాయి, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి సంవత్సరం వీటి వల్ల కోటి మంది చనిపోవడం బాధాకరమని, వీటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రిన్సిపాల్ కరపత్రాలను ఆవిష్కరించారు. బ్రహ్మానంద చారి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు రాజేశ్వరమ్మ, చిన్న రంగమ్మ, బేతంచెర్ల భక్త సంఘం అధ్యక్షుడు భజన కృష్ణయ్య, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో బిన్-బ్యాగ్ అవగాహన కార్యక్రమం

బేతంచెర్ల, అక్టోబర్ 01(పల్లెవెలుగు ): బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామపంచాయతీలో ఇంటింటా చెత్తను తడి, పొడిగా వేరుచేసి సక్రమంగా నిర్వహించడంపై




ప్రజలకు అవగాహన కల్పించేందుకు బిన్-బ్యాగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఫజుల్ రహిమాన్, డిప్యూటీ ఎంపీడీవో బి.మల్లికార్జున, టీడీపీ మండల కన్వీనర్ మరియు శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ), సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు బిన్-బ్యాగ్ విధానం, ఇంటి వద్దనే తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబం బిన్-బ్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా పాటించి చెత్తను పారిశుద్ధ్య సిబ్బందికి సక్రమంగా అందించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

# విద్యార్థుల భద్రతతో చెలగాటమా?.

### -వేదంత్ జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి. -హాస్టల్ నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలి.. ఎస్ఎఫ్ఐ.

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు నగరంలోని వేదంత్ జూనియర్ కళాశాలలో అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి లాలప్పకు గురువారం వినతిపత్రం అందజేశారు. కళాశాలలో అల్పాహారం తీసుకున్న అనంతరం సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అధికారులను కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కళాశాల యాజమాన్యంపై విచారణ జరిపి, తప్పిదాలు నిర్ధారణ అయితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు



శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఫుడ్ సేఫ్టీ అధికారులతో మాట్లాడిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం భయాందోళనలకు గురిచేయడం సరికాదని వారు పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే పరిస్థితులు ఉండాలని అన్నారు.

కర్నూలు జిల్లాలోని పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అవసరమైన అనుమతులు లేకుండానే హాస్టళ్లను నిర్వహిస్తున్నాయని, విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కర్నూలు జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, వాటికి అనుబంధంగా నిర్వహిస్తున్న హాస్టళ్లపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అహోబిలంలో అటవీశాఖ అధికారులు విస్తృత తనిఖీలు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ




పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉండడంతో అటవీ శాఖ అధికారులు గురువారం యాత్రికుల వాహనాలను తనిఖీ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ అధికారి శ్రీ చైతన్య కుమార్ రెడ్డి మరియు అహోబిలం దేవస్థానం ఏవో రంగరాజు ఆదేశాల మేరకు అహోబిలం సెక్షన్ డిప్యూటీఆర్ఓ ఎన్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఎగువ, దిగువ అహోబిలం, నల్లమల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ తీసుకొని వెళ్ళరాదని యాత్రికులకు సూచించారు. అడవిలోని జంతువులు ప్లాస్టిక్ బారిన పడకుండా పర్యావరణాన్ని రక్షించేందుకు దేవస్థానం అధికారుల సూచనలతో అటవీ శాఖ అధికారులు తనఖీలు విస్తృతం చేశారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వస్తువుల నివారణలో యాత్రికులు, భక్తులు కూడా తమ వంతుగా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం

### -ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1, పల్లె వెలుగు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటింటికీ



ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేస్తూ ప్రజల ఇంటివద్దకే సంక్షేమం అందిస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏసునాథపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఆమె అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ

ఒకటో తేదీ వచ్చిందంటే ప్రభుత్వ అధికారులే ప్రజల ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందించే నమ్మకాన్ని కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమన్నారు.అలాగే పింఛన్ల పంపిణీ జరిగే ప్రాంతాల్లో గ్రామసభ తరహాలో సమావేశాలు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోని పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారన్నారు.



ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, అధికారులు, ప్రజల సమక్షంలో స్థానిక సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రతి వారం ప్రజల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకోవడం, ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో

## మాల మహానాడు నేతల ఆత్మీయ భేటీ.. సి.రంగయ్యకు ఘన మర్యాద

హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 01 డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమతా




సైనిక్ దళ్ నాయకులు సి.రంగయ్యను గజ్జహల్లి గ్రామానికి చెందిన మాల మహానాడు సంఘ నాయకులు గురువారం ఎమ్మిగనూరులో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మాల మహానాడు సంఘానికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు సి.రంగయ్యతో చర్చించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు, సమాజ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘ నాయకులు లింగేష్, విశ్వనాథ్, తిరుమల, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో 20.84 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గానికి కు



చెందిన 43 మంది బాధితుల కుటుంబాల వైద్యం మరియు ఇతర అత్యవసర అవసరాల నిమిత్తం.. సీఎం సహాయక నిధి కింద మంజూరైన రూ. 20,84,043 లక్షల విలువైన చెక్కులను గురువారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధితులకు స్వయంగా అందజేశారు

కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకి సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆళ్లగడ్డ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజల సంక్షేమం కోసం మన కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు.

## బలపాలపల్లె గ్రామం లో పోలూరు కుటుంబాల భారీ గ్యార్మీవిందు కార్యక్రమం

బేతంచెర్ల, అక్టోబర్ 01(పల్లెవెలుగు ): బేతంచెర్ల మండలం బలపాలపల్లె



గ్రామ నివాసితులైన స్వర్గీయ పోలూరు అయ్యపురెడ్డి కుమారులు ఆధ్వర్యంలో భారీ గ్యార్మీ విందు కార్యక్రమాన్ని గురువారం గ్రామంలో ఎ . ˊ ు న ం గా నిర్వహించారు. స్వర్గీయ పోలూరు వెంకట రామిరెడ్డి, స్వర్గీయ పోలూరు భాస్కర్ రెడ్డి, స్వర్గీయ పోలూరు వెంకటేశ్వర రెడ్డి కుమారులు, పోలూరు శ్రీనివాస రెడ్డి కుమారులు, పోలూరు వీర రాఘవ చౌదరి (పి.రాఘవ రెడ్డి) కుటుంబ సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరై కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. పోలూరు బ్రదర్స్ ఢ ఫ్యామిలీ మెంబర్స్, ముఖ్య బంధుమిత్రులతో ఈ భారీ గ్యార్మి ఫంక్షన్ జన సందోహంతో కిక్కిరిసిపోయింది. గ్రామంలోని రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

# గోనెగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ,,,,,,

**ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ,,,,,,**

గోనెగండ్ల పల్లె వెలుగు అక్టోబర్ 1 గోనెగండ్ల మండల కేంద్రంలోని చావడి వద్ద నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరించారు. ఎంపీడీఓ, ఏపీఓ, వ్యవసాయ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తమ కార్యకలాపాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆటో డ్రైవర్ సేవలో, నేతన్న నేస్తం తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరించారు. పంచాయతీరాజ్, =ఔా ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) వంటి పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు రుణ సదుపాయాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు



ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడీ ఉత్సవ్‌లో భాగంగా తల్లులు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీఓ, వ్యవసాయ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో వసతి గృహాలను పరిశీలించిన జేఈవో

మహానంది, పల్లె వెలుగు మహానంది



పుణ్యక్షేత్రంలో తితిదే ఆధ్వర్యంలో 1972లో నిర్మించిన వసతి గదులను తిరుమల తిరుపతి దేవస్థానం జేఈఓ డాక్టర్ .శరత్ గురువారం రాత్రి పరిశీలించారు. ఈ గదుల పరిస్థితులపై ఈవో శ్రీనివాసరెడ్డి తితిదే ఈవోకు లేఖలు రాశారు. దీనిపై స్పందించి పరిశీలనకు వచ్చిన జేఈవో భవన నిర్మాణాల్లో భక్తుల వసతి గదుల నిర్మాణానికి సుమారు రూ.15 కోట్లు అందచనా వేయడం జరిగిందన్నారు. ఇందుకు తితిదే ఈవో రవిచంద్ర ఐఏఎస్ అనుమతి నిచ్చారన్నారు. పెద్దనంది ఎదురుగా నిర్మిస్తున్న 50 వసతి గదుల నిర్మాణ పనులకు రావాల్సిన రూ. 1కోటి మంజూరుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మహానంది క్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను జేఈఓ శరత్ ఐఏఎస్ దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా వీరికి చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,ఈవో శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం చైర్మన్, ఈవో సత్కరించి, స్వామి వారి





జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తితిదే ఏఈ లక్ష్మీపతి, డీఈ శ్రీనివాసప్రసాద్,
మహానంది ఏఈవో మధు, సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో వైసిపికి యువత జోరు.

**-రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి భారీ చేరికలు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆధ్వర్యంలో వైసీపీలో భారీగా చేరికలు జరిగాయి. ప్రముఖ వ్యాపారవేత్త రేగటి అనిల్ రెడ్డి తన స్నేహితులు, సన్నిహితులతో కలిసి సుమారు 500 మందితో వైసీపీ కండువా కప్పుకున్నారు.

వ్యాపారవేత్తగా కొనసాగుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన రేగటి అనిల్ రెడ్డి... పార్టీ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో వైసీపీలో చేరినట్లు తెలిపారు.

గతంలో టీడీపీ నాయకుడిగా పనిచేసిన తన తాత మునిశేషి రెడ్డికి నంద్యాలలో మంచి ప్రజాబలం ఉందని పేర్కొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి యువ నాయకత్వం పట్ల ఆకర్షితుడై వైసీపీలో చేరినట్లు రేగటి అనిల్ రెడ్డి తెలిపారు.

అనిల్ రెడ్డితో పాటు చేరిన 500 మందికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాలలో వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప రాజకీయాలు చేయలేదని కుల మతాలకు , పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాలలో ఒక్క శాశ్వత పని కూడా చేయలేదని వైకాపా పార్టీలో చేసిన పనులను పూర్తి చేయలేకపోయారు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడు నిర్మించినవే అదే విధంగా టీడీపీ నాయకులు పిల్లి అద్దంలో చూసుకుని పులిలాగ







ఉన్నామని అనుకుంటున్నారని ప్రజలు ఎవ్వరికి విలువ ఇవ్వాలో తెలుసుకున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు.

రేగటి అనిల్ రెడ్డి తో పాటు బాలాజీ రెడ్డి, రవితేజ, శివ రాఘవ,ప్రదీప్ రెడ్డి, కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, కూరాకు ఆంజనేయ ప్రసాద్, ప్రసాద్, షణ్ముఖ,పవన్ రాఘవేంద్ర, అశోక్ రెడ్డి, భార్గవ్, బాలకృష్ణ, నవీన్,మనీ, మనోజ్, సూర్యప్రకాశ్ రెడ్డి, సందీప్ కుమార్, కాసుల నవీన్, కాసుల నాగరాజు, సుబ్రహ్మణ్యం, వై రాజు, పవన్ కళ్యాణ్, సంపత్ రాజ్ కుమార్, బాలకృష్ణ మరియు వారి సన్నిహితులు స్నేహితులు అందరూ ఈరోజు వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగింది.

## చింతలాముని నల్లారెడ్డి స్వామిని దర్శించుకున్న

**ఎర్రకోట రాజీవ్ రెడ్డి,,,,**

**అడుగడుగునా జన నీరాజనం.. పూలవర్షంతో ఘన స్వాగతం,,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 1 గోనెగండ్ల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ఆది





చింతలాముని నల్లారెడ్డి స్వామి వారి దశమి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. మండల కన్వీనర్ కేవీ కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి దశమి వేడుకలకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. రాజీవ్ రెడ్డి గోనెగండ్ల మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం.. నినాదాలతో మార్మోగిన గోనెగండ్ల వీధులు.. జనంతో నిండిన ప్రధాన రహదారులు కనిపించాయి. ముందుగా స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రాజీవ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్సార్ సర్కిల్ నుంచి ఆది చింతలాముని నల్లారెడ్డి స్వామి ఆలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ మార్గమంతా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొనగా.. పలువురు ప్రజలు రాజీవ్ రెడ్డి కి ఆత్మీయంగా స్వాగతం పలికారు. పూలమాలలు, పూలవర్షాలు, జై జగన్.. జై రాజీవ్ రెడ్డి, జై ఎర్రకోట, జై వైఎస్సార్ నినాదాలతో గోనెగండ్లలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న రాజీవ్ రెడ్డి కి ఆలయ పూజారులు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆది చింతలాముని నల్లారెడ్డి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి గోనెగండ్ల గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు దశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దశమి మహోత్సవం సందర్భంగా గోనెగండ్లలో భక్తిశ్రద్ధలతో పాటు వైఎస్సార్సీపీ శ్రేణుల ఉత్సాహం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ పూజారులు, నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి





గోకవరం, అక్టోబర్ 01 పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, పేదల ఆర్థిక ప్రగతికి వేసిన బాటలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు, గోకవరం మండలం తంటికొండ గ్రామంలో చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర ఇంటి వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పేదలు మరియు బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

## సనాతన ధర్మ ప్రచారకుడు రాధా మనోహర్ దాస్‌కు ఘన స్వాగతం

తాళ్లపూడి, అక్టోబర్ 01 పల్లె వెలుగు సనాతన ధర్మం, శ్రీకృష్ణ భక్తి, శాంతి, మానవ సేవా సందేశాలను ఆస్ట్రేలియా దేశమంతటా విస్తరించి, పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి




వస్తున్న తాళ్లపూడి వాసి రాధా మనోహర్ దాస్‌కు స్థానికులు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఆయన చేసిన ధార్మిక సేవలకు గుర్తింపుగా అక్కడి ప్రతినిధులు ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కారం తాళ్లపూడి గ్రామానికే గర్వకారణమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాళ్లపూడికి చెందిన రాధా మనోహర్ దాస్ చిన్నప్పటి నుంచి దైవభక్తి, దేశభక్తి మెండుగా ఉన్న వ్యక్తి. ఆర్ఎస్ఎస్ సంస్థలో శిక్షణ పొంది దేశ సేవ, హిందూ మత పరిరక్షణ లక్ష్యంగా నిస్వార్థంగా పని చేస్తున్నారు. తాళ్లపూడిలో ఏ దైవ కార్యక్రమం జరిగినా, ఆయన దేశంలో ఎక్కడ ఉన్నా సొంత ఖర్చులతో విచ్చేసి కార్యక్రమాలను విజయవంతం చేస్తుంటారు. ప్రజల్లో దేశభక్తిని, ధార్మిక చింతనను పెంపొందించేలా ఆయన చేసే బోధనలు ఎంతో విలువైనవని స్థానికులు కొనియాడుతున్నారు. ఇటువంటి నిస్వార్థ సేవకుడు తమ గ్రామంలో జన్మించడం అదృష్టమని పేర్కొంటున్నారు. ఆస్ట్రేలియాలో విజయయాత్ర పూర్తి చేసుకుని భారతదేశానికి తిరిగి విచ్చేస్తున్న ఆయన రాకను ఆకాంక్షిస్తూ తాళ్లపూడి గ్రామస్తులతో పాటు నామన పరమేశ్వరరావు, జద్దు వెంకట శ్రీనివాసరావు, నామన రవి, ఆర్ఎంపీ డాక్టర్ నల్లాకుల పండు తదితరులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు